ఆంధ్రప్రభ
Estd. 1938
Journalism first!
తూర్పు గోదావరి
EAST GODAVARI
సోమవారం 23, ఏప్రిల్ 2018




- ఎమ్‌సెట్ కోడ్ విడుదల చేసిన మంత్రి గంటా

# విద్యతోనే సమాజ మార్పు

(కాకినాడ, ఆంధ్రప్రభ ప్రతినిధి) :

నాణ్యమైన విద్యకు కోసం పలు చర్యలు తీసుకుంటుందని మంత్రి ఉన్నత విద్య శాఖమంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇందులో నైతిక విలువలు, సాంకేతిక విద్య, నైపుణ్యాలపై ఎక్కువ దృష్టి సారించామన్నారు. సమాజాన్ని మార్చే శక్తి కేవలం విద్యకే ఉందని, అందువలనే 16వేల కోట్ల లోటు బడ్జెట్‌లో ఉన్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం విద్యా విభాగానికి అధిక మొత్తంలో నిధులను మంజూరు చేస్తుందన్నారు. ఎంసెట్ 2015, 16లలో ఆఫ్‌లైన్‌లో దిగ్విజయంగా నిర్వహించగా 2017లో ఆన్‌లైన్ విధానంలో పారదర్శకతతో నిర్వహించడం జరిగిందన్నారు. ఆన్‌లైన్ పరీక్ష వలన ఫలితాలను తొందరగా విడుదల చేయడం జరుగుతుందని, దీని వలన విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు తరలిపోకుండా అరికట్టవచ్చునన్నారు. ఈ సంవత్సరం కూడా ఇంజనీరింగ్ తరగతులను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఎంసెట్ పరీక్షను నిర్వహించడానికి పలు

- మిగతా 2లో..

## ప్రశాంతంగా ఎంసెట్ ఆన్‌లైన్ పరీక్షలు

- జేఈఈ, నీట్‌తో స్వల్పంగా తగ్గిన పోటీ..

**రాజమహేంద్రవరం, ప్రభన్యూస్, ప్రతినిధి :** ఎంసెట్ ప్రవేశాలకు ఆన్‌లైన్లో ఆదివారం నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఆదివారం ఉండి ఈనెల 25వ తేదీవరకు విద్యార్థులకు బ్యాచ్‌లు వారీగా నాలుగు రోజుల పాటు పరీక్షలు నిర్వహిస్తున్నారు. వీటి నిర్వహణకు సంబంధించి కాకినాడ జెఎన్‌టియు ఏర్పాట్లు పూర్తిచేసింది. గత ఆరేళ్లుగా పోల్చితే అభ్యర్థుల పోటీలో పెద్దగా మార్పులు మేవంటున్నారు నిర్వాహకులు. అయితే ఈ ఏడాది స్వల్పంగా తగ్గుముఖం పట్టినట్లుఉంది. అయితే జేఈఈ, నీట్ పరీక్షల




- మిగతా 2లో..

# విద్యతోనే సమాజ మార్పు

విశ్వవిద్యాలయాలు పోటీ పడుతుండగా ఎటువంటి విమర్శలు, ఇబ్బందులకు తావులేకుండా మూడుసార్లు దిగ్విజయంగా ఎంసెట్ ప్రవేశ పరీక్షను నిర్వహించిన జెఎన్‌టియు కాకినాడకు ఈ ప్రవేశ పరీక్ష నిర్వహణ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. అకడమిక్ క్యాలెండర్‌ను పకడ్బందీగా రూపొందించి నిర్దేశించిన తేదీలలోనే ఆయా కార్యాచరణలను చేపట్టడం జరుగుతుందని, ఇందులో ఎటువంటి మార్పులకు తావు లేదని తెలిపారు. ఇంత పెద్ద స్థాయిలో ఎంసెట్ ప్రవేశ పరీక్షను సుమారు 3లక్షల మంది విద్యార్థులకు నాలుగు రోజులలో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించడం ఆంధ్రప్రదేశ్‌కే సాధ్యమైందన్నారు. జెఎన్‌టియుకె అధికారులు మరియు టిసిఎస్ వారి సాంకేతిక సహాయంతో ఈ ప్రతిష్ఠాత్మకమైన పరీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల సాధకబాధలను అర్థం చేసుకుని ఎప్పటి నుంచో అమల్లో ఉన్న ఒక నిమిషం ఆలస్యాన్ని సడలించాలని, విద్యార్థులు ఆలస్యానికి గల సరైన కారణాలను చూపించినట్లయితే ఒకటి లేదా రెండు నిమిషాల వరకు పరీక్షకు అనుమతించాలని సూచించారు.

మొదటి రోజు నిర్వహించిన ఏపి ఎంసెట్ ప్రవేశ పరీక్షను ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా నిర్వహించామని కన్వీనర్ ప్రొ.సిహెచ్. సాయిబాబు తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి 1,99,309మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, అగ్రికల్చర్ బమెడికల్ విభాగానికి 76,686మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని కన్వీనర్ ప్రొ.సిహెచ్.సాయిబాబు తెలిపారు. మొత్తంగా ఏపి ఎంసెట్‌కు 2,75995మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి మొదటి రోజు ఉదయం 32,772 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 31,157 మంది పరీక్షకు హాజరయ్యారని, 1615మంది గైర్హాజరయ్యారన్నారు. మొత్తం 95.07 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షకు 32,762 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 31,117మంది పరీక్షకు హాజరయ్యారని, 1645 మంది గైర్హాజరయ్యారన్నారు. మొత్తం 94.98 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు.

ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం, రిజిస్ట్రార్ ప్రొ.వి.వి.సుబ్బారావు, డైరెక్టర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు, కో-కన్వీనర్ ప్రొ.ఎస్.శివనాగరాజు, కో-ఆర్డినేటర్లు ప్రొ.జెవిఆర్.మూర్తి, ప్రొ.బి.బాలకృష్ణ, ప్రోగ్రాం డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎంసెట్ ఆన్‌లైన్ పరీక్షలు

ప్రభావమే ఎంసెట్‌పై ఎక్కువగా కనిపిస్తుంది. జిల్లాలో రాజమహేంద్రవరం, కాకినాడ, అమలాపురం ప్రాంతాల్లో పరీక్షలు నిర్వహించారు. రాజమహేంద్రవరంలో గోదావరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, లూథరగిరిలోని ఐయాన్ డిజిటల్ జోన్, కాకినాడలో కాకినాడ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల, ఆదిత్య కళాశాల అలాగే అమలాపురంలో శ్రీనివాస ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, ఐయాన్ డిజిటల్ జోన్, అచ్యుతాపురం సెంటర్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశారు. రోజుకు రెండు విడతలుగా ఉదయం పది గంటలల నుంచి 1.00గంట, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి వరకు పరీక్షలు నిర్వహిస్తున్నారు.

**జేఈఈ, నీట్‌తో తగ్గిన పోటీ :** 2016 నుంచి ఎంసెట్ నిర్వహణలో వచ్చిన సంస్కరణలు పోటీని ప్రేరేపిస్తున్నా జాతీయ స్థాయి పరీక్షలు జేఈఈ, నీట్ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. గత ఏడాది వైద్య విద్యలో ఎంబీబీఎస్, బిడీఎస్ కోర్సులకు నీట్‌ను తప్పనిసరి చేయడంతో వైద్య విద్యకు పోటీ పడేవారు తగ్గుముఖం పడుతున్నారు, ఈ ఏడాదిలో స్వల్ప సంఖ్యలో తగ్గారు. కొందరు ఎంసెట్‌కు ప్రత్యామ్నాయమంగా మాత్రమే ధరఖాస్తు చేస్తున్న పరిస్థితి ఉంది. జేఈఈ ప్రధాన పరీక్ష ఇప్పటికే నిర్వహించడంతో పరీక్షకు సంబంధ్ధించి కీ విడుదల చేశారు. ఓ అంచనా రావడంతో సీటు గ్యారంటీ లేనివారు ఎంసెట్ విషయంలో ప్రత్యేక దృష్టిసారించే అవకాశముంది.